కార్యదర్శులు సమయపాలన పాటించాలి: డీపీవో

బజార్‌హత్నూర్, అక్టోబరు1: పంచాయతీ కార్యదర్శులు ప్రతీఒక్కరు సమయపాలన పాటించాలని డీపీవో శ్రీలత అన్నారు. మండలం పరిదిలోని మోర్కండి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో పారిశుధ్య పనులను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామం ఆధ్వర్యంలో ప్రతీ శుక్రవారం డ్రైడేను నిర్వహించాలని, పారిశుధ్య పనులను ప్రతీరోజు నిర్వహించాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీ పరిదిలోని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



• రోడ్డు ప్రమాదానికి గురైన కారు



• మేకల గండి మూల మలుపు



జాతీయ రహదారిపై డేంజర్ స్పాట్స్!

- ప్రమాదకరంగా మారిన మేకల గండి మూలమలుపులు
- ప్రతీ ఏటా ప్రమాదాలు, గాలిలో కలుస్తున్న ప్రాణాలు
- రహదారుల నిర్మాణంలో అడుగుడుగునా లోపాలు
- అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హైవే అథారిటీ అధికారులు

ఆదిలాబాద్, అక్టోబరు1 (ఆంధ్రజ్యోతి): జిల్లా మీదుగా వెళ్తున్న హైవేలపై డేంజర్ స్పాట్స్ ప్రయాణికుల ప్రాణాలనుతీస్తున్నాయి. ఒకటికాదు.. రెండుకాదు ఏటా పదుల సంఖ్యలో ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. అయినా అధికార యంత్రాంగానికి పట్టింపే లేకుండా పోతోంది. ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడే అధికారులు హడావుడి చేయడం.. ఆ తర్వాత మరిచిపోవడంతో ప్రమాదాలకు అడ్డుకట్ట పడడం లేదు. జిల్లా మీదుగా 85 కిలో మీటర్ల మేర 44వ జాతీయ రహదారి వెళ్తోంది. గతంలోనే 11 చోట్ల బ్లాక్ స్పాట్లను డేంజర్ జోన్లుగా పోలీసులు గుర్తించారు. అయినా నేషనల్ హైవే అథారిటీ అధికారులు లోపాలను గుర్తించి సరి చేయకపోవడంతో జరుగుతూనే ఉన్నాయి. ప్రమాదం జరిగిన ప్రతీ సారి అతివేగం నిర్లక్ష్యమే కారణమని చెప్తున్నా రహదారి లోపాలను మాత్రం గుర్తించే ప్రయత్నం చేయడం లేదు. గడిచిన మూడేళ్లలో ఒకే చోట ప్రమాదాలు జరగడంతో 13 మంది ప్రయాణికులు మరణించగా పదుల సంఖ్యలో ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. అధికారుల నిర్లక్ష్యంతో గుడిహత్నూర్ మండలంలోని మేకల గండివద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్న భద్రత చర్యలు చేపట్టకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నేషనల్ హైవే అథారిటీ నిర్లక్ష్యంపై కొందరు జిల్లావాసులు హైకోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారు.

భరోసా లేని ప్రయాణం

జిల్లాలో హైవేపై ప్రయాణించాలంటేనే ప్రయాణికులు జంకుతున్నారు. అసలు ఇంటి నుంచి బయటకు వెళ్లిన ప్రయాణికులకు తిరిగి ఇంటికి వచ్చేంతవరకు భరోసానే లేకుండాపోతోంది. అడుగడుగునా గుంతలు అధ్వానంగా మారిన రోడ్లతో తరచూ ప్రమాదాలు జరుగుతూనేఉన్నాయి. అడిగేవారే లేరన్నట్లుగా మరమ్మతులు చేయడంలోనూ కాంట్రాక్టు కంపెనీ తీవ్ర నిర్లక్ష్యం చేస్తోంది. మూలమలుపుల వద్ద కనీసం హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటుచేసిన దాఖలాలు కనిపించడం లేదు. ప్రతీఏటా మేకల గండి వద్దే భారీ ప్రమాదాలు జరుగుతున్నా పట్టింపు కనిపించడం లేదు. రెండేళ్ల క్రితం జిల్లాకేంద్రానికి చెందిన పంచాయతీరాజ్ డీఈ కుటుంబం ప్రాణాలు కూడా అక్కడే జరిగిన రోడ్డు ప్రమాదంలో గాలిలో కలిశాయి. ఇలా నిత్యం జాతీయ రహదారిపై ఎక్కడో ఓ చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రమాదాలకు అసలు కారణం ఏమిటన్నది కూడా అధికారులు పసిగట్టలేక పోతున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

వేగాన్ని నియంత్రించే చర్యలేవి?

జాతీయ రహదారిపై వాహనాల వేగం నియంత్రణకు అధికారులు నామమాత్రంగానే చర్యలు చేపడుతున్నట్లు కన్పిస్తోంది. స్పీడ్ బ్రేకర్‌తోపాటు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల్సిఉంది. కానీ ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. గతంలో స్పీడ్ గన్‌తో వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు పోలీసులు ప్రయత్నించేవారు. కానీ కొన్ని రోజులుగా స్పీడ్ గన్‌తో వేగంగా వెళ్తున్న వాహనాలపై జరిమానాలు విధిస్తున్న పరిస్థితులు లేవు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఒకే ఒక స్పీడ్ గన్‌కు మరమ్మతులు చేయించలేకపోవడంతో మూలాన పడి ఉన్నట్లు తెలుస్తోంది. చాలాచోట్ల రహదారికి అడ్డంగా సర్వీసు రోడ్లను ఏర్పాటు చేస్తూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న అధికారులు చూసి చూడనట్లుగానే వివరిస్తున్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా రియల్‌ఎస్టేట్ మాఫియా అడ్డగోలుగా వ్యవహరిస్తున్నా అడిగేవారే కరువుతున్నారు. జాతీయ రహదారి వెంట ఉన్న దాబా హోటల్ వద్ద రోడ్లపైనే భారీ వాహనాలను పార్కింగ్ చేస్తున్న పట్టించు కునే నాథుడే కరువుతున్నారు. హైవే అథారిటీ పెట్రోలింగ్ నామ మాత్రంగానే కనిపిస్తుంది. మరమ్మతులు చేయాల్సిన వాహనాలు రోడ్డుపైననే రోజుల తరబడి ప్రమాదకరంగా నిలిపి ఉంచుతున్న కనీసం హెచ్చరిక బోర్డులను ఏర్పాటుచేసి జాగ్రత్తలు తీసుకోవడం లేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రహదారి నిర్మాణంలోనే లోపాలు

జిల్లామీదుగా వెళ్తున్న 44వ జాతీయ రహదారి నిర్మాణంలోనే లోపాలు ఉన్నట్లు గతంలోనే గుర్తించారు. కానీ అధికారులు నేటికీ లోపాలను సరి చేసి మరమ్మతులు చేపట్టకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా నేరడిగొండ మండలకేంద్రంతోపాటు కుప్టి ఘాట్స్ వద్ద ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇచ్చోడ మండలం ఎక్స్ రోడ్‌తోపాటు దాబాల వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి. గుడిహత్నూర్ మండలకేంద్రంతోపాటు మేకల గండి, మావల మండలం ఎక్స్ రోడ్ జైనథ్ మండలం పిప్పరవాడ టోల్‌ప్లాజాల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. గుడిహత్నూర్ మండలం మేకలగండి వద్ద హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపు వచ్చే క్రమంలో రోడ్డు ఏటవాలుగా ఉండడంతో వాహనాల వేగం భారీగా పెరుగుతోంది. ఈమలుపుల వద్ద వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టినట్లు కనిపించడం లేదు. జిల్లావ్యాప్తంగా చాలాచోట్ల బ్లాక్‌స్పాట్లను గుర్తించిన నేషనల్ హైవేఅథారిటీ చర్యలు చేపట్టకపోవడం ప్రయాణికుల పాలిట శాపంగా మారుతోంది. మేకల గండి వద్ద గతంలోనూ చిరుతపులి, జింకలు రోడ్డు ప్రమాదం బారినపడి మృతి చెందిన దాఖలాలున్నాయి. ఇక్కడ ఎనిమల్ అండర్ పాసింగ్ బ్రిడ్జిలను నిర్మించాల్సి ఉండగా రహదారి నిర్మాణసంస్థ నిబంధనలను పట్టించుకోలేదన్న ఆరోపణలు వస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతో జరుగుతున్న ప్రమాదాలకు బాధ్యులు ఎవరన్నా ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

గుడిహత్నూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం



మృతులు ఎండీ ఖాజా మొయిజొద్దీన్, మహ్మద్ ఉస్మానుద్దీన్, మహమ్మద్ అలీ (ఫైల్)

గుడిహత్నూర్, అక్టోబరు1: ఓ శుభ కార్యానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న ఆ కుటుంబాన్ని మృత్యువు రోడ్డు ప్రమాద రూపంలో కబళించింది. మరో 15నిమిషాల్లో ఇంటికి చేరుకుంటామనే క్రమంలో వారు ప్రయాణి స్తున్న వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న సైడ్ పిల్లర్‌ను ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతిచెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలకేంద్రంలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీకి చెందిన ఒకే కుటుంబానికి చెందిన షేక్ ముజుద్దీన్, మొయినుద్దీన్, మహ్మద్ అలీ, ఉస్మానుద్దీన్, ఫరుద్దీన్, అయేషా, ఈక్వారా, సో యాల్ నిర్మల్ జిల్లా భైంసాలో జరిగే శుభకార్యానికి వెళ్లారు. తిరిగి ఆదిలాబాద్‌కు వస్తుండగా గుడిహత్నూర్ మండలం కేంద్రంలోని మేకల గండి వద్ద వారు ప్రయాణిస్తున్న బోలేరో మ్యాక్స్ పికప్ వాహనం అతివేగంతో అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్నసైడ్ పిల్లర్‌ను ఢీకొని బోల్తాపడింది. ఈ ప్రమాదం వాహనంలో ఉన్న షేక్ ముజుద్దీన్ (65), మొయినుద్దీన్ (40) అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన ఆరుగురిని అం బులెన్స్‌లో రిమ్స్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మహ్మద్ అలీ (5), ఉస్మానుద్దీన్ (12) మరణించారు. చికిత్స పొందు తున్న ఫరుద్దీన్ (11) పరిస్థితి విషమించి తెల్లవారు జామున మృతిచెందాడు. గాయా లపాలైన అయేషా, ఈక్వారా, సోయాల్ చికిత్స పొందుతున్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలియగానే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతిచెందిన వారిని గాయపడ్డ వారిని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు.

• ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

గుడిహత్నూర్‌లోని మేకలగండి వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదం ఘటనా స్థలాన్ని ఎస్పీ గౌస్‌ఆలం మంగళవారం ఉదయం పరిశీలించారు. అతివేగం వల్లే ప్రమాదం జరిగినట్లు వెల్లడించారు.



• ప్రమాదం జరిగిన ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

సంక్షిప్త సమాచారం



మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి

ప్రజలను బీజేపీ తప్పుదోవ పట్టిస్తోంది: భోజారెడ్డి

ఆదిలాబాద్‌రూరల్, అక్టోబరు1: రాష్ట్రంలో ఎనిమిది మంది ఎంపీలను 8 ఎమ్మెల్యేలను గెలిపించిన తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించేలా రుణమాఫీ, రైతు భరోసాపై బీజేపీ అనుసరిస్తున్న విధానాన్ని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి తప్పు బట్టారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉండి రాష్ట్ర రాజధానిలో ధర్నాలు చేయడం సిగ్గు చేటన్నారు. రాష్ట్ర ప్రజలు చూసి నవ్వుతున్నారని ఎద్దేవా చేశారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలలో మహనీయుల జయంతి వేడుకలు

బోథ్, అక్టోబరు1: మండలంలోని సోనాల గ్రామంలో దసరా సెలవులు దృష్టిలో ఉంచుకుని మంగళవారం వివేకానంద పాఠశాలలో గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పోరాట పటిమ వారి దేశ భక్తిని విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించి చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణచైతన్యతో పాటు ఉపాధ్యాయ బృందం సభ్యులు పాల్గొన్నారు.

విధుల్లో కుప్పకూలిన హెడ్ కానిస్టేబుల్

తాంసి, అక్టోబరు1: విధుల్లో ఉండగానే ఓ హెడ్‌కానిస్టేబుల్ గుండెపోటుతో కుప్పకూలిన ఘటన తాంసి పోలీస్‌స్టేషన్‌లో చోటుచేసుకుంది. జైనథ్ మండలంలోని బెళగం గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ గంగన్న(58) మంగళవారం స్టేషన్‌లో విధులకు హాజరయ్యారు. ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో సిబ్బంది వెంటనే 108కు సమాచారం అందించారు. కాగా అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు. అదే పోలీస్ స్టేషన్‌లో ఆయన కుమారుడు చిరంజీవి రైటర్‌గా పనిచేస్తున్నాడు.

ప్రిన్సిపాల్‌ను సన్మానించిన పీఆర్‌టీయూ నాయకులు

బోథ్, అక్టోబరు1: సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నూతనంగా మున్సిపల్ బాధ్యతలు తీసుకున్న జి.సంగీతను మంగళవారం పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ సంఘం తరపున సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

దసరా సెలవులొచ్చేశాయ్..!

• పాఠశాలలకు సెలవులు ప్రకటించిన విద్యాసంస్థలు • ఊళ్లకు పయనమైన విద్యార్థులు



బస్టాండ్‌ల వద్ద ప్రయాణికులు





ఇచ్చోడ/బోథ్/ఆదిలాబాద్‌రూరల్, అక్టోబరు 1: రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థలకు దసరా సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు మంగళవారం ఇంటి బాట పట్టారు. దసరా పండుగ సందర్భంగా ఈనెల 2 నుంచి 14 వరకు సెలవులు ప్రకటించారు. అక్టోబరు 15న విద్యాసంస్థలు తెరుచుకోనున్నాయి. మంగళవారం ఆయా వసతిగృహాల వద్దకు విద్యార్థుల తల్లిదండ్రులు రావడంతో సందడి నెలకొంది. దీంతో ఆర్టీసీ బస్సుల వద్ద విద్యార్థులు వారి పోషకులతో బస్సు స్టాప్‌ల వద్ద భారీ రద్దీ కనిపించింది. ప్రభుత్వ హాస్టళ్లతో పాటు కస్తూర్బా సాంఘిక సంక్షేమ గురుకుల ఆదర్శ ఎస్టీ బాలికల బాలుర హాస్టల్ నుంచి విద్యార్థులు తరలివెళ్లారు. వారి పిల్లలను తీసుకుని వెళ్లేందుకు తల్లిదండ్రులు రావడంతో బస్టాండ్‌లో ప్రయాణీకులతో నిండిపోయాయి. బస్సులు సైతం ప్రయాణీకులతో కిక్కిరిసిపోయాయి. ఏదిఏమైనా పాఠశాలల వద్ద తల్లిదండ్రుల పిల్లల కోలాహలం కనిపించింది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల నుంచి తమ సొంత ఊళ్లకు మంగళవారం బయల్దేరారు. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్ ఆర్టీసీ బస్టాండ్ విద్యార్థులతో బస్టాండ్ కిటకిటలాడింది. మరోవైపు దసరా నేపథ్యంలో ఆర్టీసీ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 412 బస్సులను ఏర్పాటు చేసింది.

ప్రథమ ర్యాంకర్‌కు ఎస్పీ సన్మానం



ప్రవళికను సన్మానిస్తున్న ఎస్పీ గౌస్ ఆలం

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 1: పోలీసు సిబ్బంది పిల్లలు కుటుంబ సభ్యులు ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం ఆకాంక్షించారు. డీఎస్సీ ఫలితాల్లో ఆదిలాబాద్ జిల్లా షీ టీమ్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సత్యమోహన్ కూతురు ప్రవళిక జిల్లా ప్రథమ ర్యాంకు సాధించింది. దీంతో ఆమెను ఎస్పీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెఎలిపారు.

వృద్ధులను గౌరవించాలి: కలెక్టర్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 1: వృద్ధులను ప్రతీఒక్కరు గౌరవించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని జడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం అంతర్జాతీయ వయోవద్ధుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు ఎస్పీ సురేందర్, జిల్లా సమైఖ్య అధ్యక్షులు డాక్టర్ దేవిదాస్ దేశ్‌పాండేతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధులు అంటే కేవలం వయస్సు పైబడిన వారు కాదని, పూర్తి జీవితాన్ని చూసిన అనుభవజ్ఞులని అన్నారు. నేటితరం చూపిస్తున్న వ్యవహార శైలిని పరిగణనలోకి తీసుకొని అంతర్జాతీయ స్థాయిలో ఈ సమస్యలను చర్చించి వృద్ధుల దినోత్సవాన్ని జరుపుకోవాల్సిన అవశ్యకతను గుర్తించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేందర్, ఆర్డీఓ వినోద్ కుమార్, డీడబ్ల్యూఓ సబిత, డీఆర్‌డీఓ సాయన్న, అదనపు డీఎంహెచ్‌ఓ సాధన, వయోవృద్ధుల జిల్లా సమైఖ్య అధ్యక్షులు డాక్టర్ దేవిదాస్ దేశ్‌పాండే, జనరల్ సెక్రటరీ రాం కులకర్ణి, డాక్టర్ సుధాకర్ సీనియర్ సభ్యులు, కెశివన్న, పల్ల సత్యనారాయణ, ఎన్‌కిషన్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు

సర్వేను మరోసారి అడ్డుకున్న స్థానికులు

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 1: ఆదిలాబాద్‌లోని ఖానాపూర్ చెరువులో అక్రమాలను గుర్తించడానికి మంగళవారం మరోసారి అధికారులు చేపట్టిన సర్వేను స్థానికులు అడ్డుకున్నారు. వీరికి కాంగ్రెస్ కౌన్సిలర్ జహీర్ రంజాని మద్దతు తెలిపారు. ఆర్డీవో వచ్చి తమతో మాట్లాడిన తర్వాతే సర్వే చేపట్టాలని కౌన్సిలర్ డిమాండ్ చేశారు. సర్వే భయంతో పేద ప్రజలకు నిద్రాహారాలు లేవన్నారు. అధికారులు ఎంతో నచ్చచెప్పినప్పటికీ స్థానికులు వినకడపోవడంతో వెనుతిరిగారు.

• సర్వే ఆపాలని కాంగ్రెస్ కౌన్సిలర్ల వినతి

ఆదిలాబాద్‌లోని ఖానాపూర్ చెరువు ప్రాంతంలో ఉన్న కొన్ని ఇండ్లకు హైడ్రా పేరుతో మార్కింగ్‌లు వేసి పేద లను భయాందోళనలకుగురి చేస్తున్న విషయంలో వెంటనే ఆ ప్రక్రియ ఆపాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు జహీర్ రంజాని, బండారి సతీష్ కోరా రు. ఈవిషయమై కమిషనర్ ఖమర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. చెరువు తిరిగి ప్రాంతంలో సాధారణ పరిస్థితులు నెలకొల్పడానికి చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు ఇమ్రాన్ ఉన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు ఆదివాసీల సన్మానం

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు1: నూతనంగా ఎన్నుకోబడిన ఆదిలాబాద్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మేకల మధుకర్‌ను ఆదివాసీ నాయకులు సత్కరించారు. మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గం నుంచి మేకల మధుకర్ నియమించడంపై తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.


వివేకానంద పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు


బతుకమ్మలను తీసుకువస్తున్న విద్యార్థినులు


బతుకమ్మ ఆడుతున్న సైన్స్ కళాశాల విద్యార్థినులు



తలమడుగు పాఠశాలలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎంఈవో

పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు

● తీరొక్క పూలను పేర్చి బతుకమ్మ ఆడిన విద్యార్థులు, ఉపాధ్యాయులు

బోథ్, అక్టోబరు1: మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని నాగభూషణం సన్‌షైన్ యూటర్న్, ప్రగతి పాఠశాలలతో పాటు సోనాల మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో విద్యార్థులు బతుకమ్మ పండుగ వేడుకలను జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలనుపేర్చి కోలాటం ఆడుతూ వేడుకలను జరుపుకున్నారు.

సిరికొండ: మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలతోపాటు ప్రాథమిక, ఉన్నతపాఠశాలలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. విద్యార్థులకు చదువుతోపాటు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయాలనే ఉద్దేశంతో పాఠశాలలో వేడుకలను నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ సంధారాణి తెలిపారు. కార్యక్రమంలో సిరికొండ జడ్పీహెచ్ఎస్ హెచ్‌ఎం సునీల్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగారాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరడిగొండ: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలతోపాటు వడూర్, కుమారీ, గ్రామాల్లో మంగళవారం బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మ పాటలపై నృత్యాలుచేస్తూ గ్రామంలో బతుకమ్మను ఊరేగించారు. ఇందులో హెచ్‌ఎం భూమారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఇంద్రవెల్లి: మండలంలోని ముత్నూర్‌లో ప్రాథమిక పాఠశాలలో మెస్రం రవీందర్, ప్రధానోపాధ్యాయుడు ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులు బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాందేవ్, గ్రామ పెద్దలు హేరేకుమ్ర లచ్చు పటేల్, తుమ్రం మారుతి తదితరులు ఉన్నారు.

బజార్‌హత్నూర్: మండలకేంద్రంలోని కురుక్షేత్ర పాఠశాలలో విద్యార్థులు బతుకమ్మ వేడుకలను ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

తలమడుగు: తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని ఎంఈవో వెంకట్రావ్ అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ తెలంగాణ మహిళలు ఎక్కువ ఇష్టపడే పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. అనంతరం రంగురంగుల పూలతో బతుకమ్మ ఏర్పాటు చేసి ఆట, పాటతో, విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. బరంపూర్, సుంకిడి పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 1: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని ఆదిలాబాద్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగీత అన్నారు. మంగళవారం కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థినులు తీరొక్క పూలతో అందంగా పేర్చి బతుకమ్మకు తయారు చేశారు. బతుకమ్మ డీజే పాటలకు ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థినులు చేసిన నృత్యాలు అలరించాయి.

బతుకమ్మ ఆడిన అదనపు కలెక్టర్

జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలో నిర్వహించిన ముందస్తు బతుకమ్మ సంబరాలు అట్టహాసంగా సాగాయి. ఈ సంబరాలకు ఆదిలాబాద్ అనదపు కలెక్టర్ శ్యామల దేవి పాల్గొన్నారు. విద్యార్థినులు బతుకమ్మ అందంగా పేర్చి రెడీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, కళాశాల ప్రిన్సిపల్ అతిక్ బేగం, మహిళ అధ్యాపకులు, విద్యార్థినులు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ సందడి చేశారు.


శిక్షణ పొందిన కార్మికుడికి సర్టిఫికెట్‌ను అందజేస్తున్న దృశ్యం

తాగునీటి సరఫరా బాధ్యత మల్టీపర్పస్ వర్కర్లదే

● డీఆర్‌డీవో పీడీ సాయన్న

ఇంద్రవెల్లి, అక్టోబరు1: గ్రామాల్లో నీటి సరఫరా బాధ్యత గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న మిషన్ భగీరథ శిక్షణపొందిన మల్టీపర్పస్ వర్కర్లదేనని డీఆర్‌డీవో పీడీ సాయన్న పేర్కొన్నారు. గ్రామాల్లో నీటి సరఫరాపై మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఎంపీడీవో సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీల మల్టీపర్పస్ కార్మికులకు నీటి సరఫరాపై 4రోజులు నిర్వహించి శిక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. శిక్షణ పొందిన కార్మికులకు సర్టిఫికెట్లు అందజేసి ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న పనులను గ్రామాల్లో క్షేత్రస్థాయిలో అమలుచేసి గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పైప్‌లైన్ లీకేజీ, మోటార్ మరమ్మతులు లాంటి చిన్న సమస్య వచ్చినా వెంటనే శిక్షణ పొందిన మల్టీపర్పస్ కార్మికులు వెంటనే స్పందించిన సమస్యను పరిష్కరించి నీటి సమస్య రాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భానుకుమార్, ఆయా జీపీల మల్టీపర్పస్ కార్మికులు ఉన్నారు.

పనిభారం పెరిగింది.. సర్వే చేయలేం

● నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరైన ఏఈఓలు


నిరసన తెలుపుతున్న అధికారులు

ఇచ్చోడ, అక్టోబరు1: మండలంలోని ఆరు క్లస్టర్ల ఏఈఓలు తమ సమస్యలను తెలుపుతూ మంగళవారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన డిజిటర్ క్రాప్ సర్వేకు నిరసనగా ఇచ్చోడ మండల వ్యవసాయ విస్తరణ అధికారులు నల్లబ్యాడ్జీలు ధరించి రైతువేదిక భవనంలో జరిగిన వీసీకి హాజరై విధులు నిర్వహించారు. డిజిటర్ సర్వే కోసం గ్రామస్థాయిలో సహాయకులను నియమించాలని రాష్ట్ర వ్యవసాయ సంచాలకులకు సమస్యను విన్నవించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు సంజీవ్‌నాయక్, అనుదీప్‌రెడ్డి, శృతి, లక్ష్మి, ఉదయ్, సాయిరాంలు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

● తహసీల్దార్ రాజమోహన్

తలమడుగు,అక్టోబరు1: మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతూ ఆర్థికంగా ఎదగాలని తహసీల్దార్ రాజమోహన్ కోరారు. మంగళవారం మండలంలోని పల్సీ (బి) గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ మహిళా సంఘాలను మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను సద్వినియోగపరచుకోవాలన్నారు. తలమడుగు వసుంధర మండల సమైక్య ద్వారా పల్సీ గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా విఠలర్బాయి మహిళాస్వయం సహాయక సంఘాలకు స్టీల్‌సామాన్లు దుకాణాల సముదాయాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక రుణాలను సద్వినియోగపరచుకోవాలన్నారు. అదే విధంగా గ్రామాల్లో ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. స్టీల్ సామగ్రి ద్వారా ప్లాస్టిక్‌ని అరికట్టవచ్చన్నారు. అనంతరం దుకాణ సముదాయాన్ని ప్రారంభించారు. ఇందులో ఎంపీడీవో చంద్రశేఖర్, ఐకేపీ ఏపీఎం స్వామి, పంచాయతీ సెక్రటరీ వినోద్, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు విద్యార్థినుల ఎంపిక

తలమడుగు, అక్టోబరు1: లక్షట్‌పేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మంగళవారం జరిగిన జోనల్‌స్థాయి రెజ్లింగ్ (కుస్తీ) ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో తలమడుగు మండలం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల సుంకిడి కి చెందిన నలుగురు విద్యార్థులు ఆర్.అనూష, పదవ తరగతి శిరీషా 9వ తరగతి భవిష్య, శ్రీలత ఏడవ తరగతిలు పాల్గొనగా అందులో ముగ్గురు అమ్మాయిలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామేశ్వరి, పీడీ జి.నాందేవ్ పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలియజేశారు. కాగా ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు నారాయణపేటలో రాష్ట్రస్థాయి రెజ్లింగ్ (కుస్తీ) పోటీల్లో ఈ ముగ్గురు అమ్మాయిలు పాల్గొనున్నట్లు పీడీ జి.నాందేవ్ తెలిపారు.



రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన పాఠశాల విద్యార్థులు

తండ్రి స్వీపర్.. కూతురు కాబోయే టీచర్


ఏలేటి జ్ఞాన ప్రగతి

తాంసి, అక్టోబరు1: మండలంలోని కప్పర్ల గ్రామానికి చెందిన ఏలేటి జ్ఞానప్రగతి డీఎస్సీ ఫలితాల్లో టీచర్ ఉద్యోగానికి అర్హత సాధించింది. పదో తరగతి వరకు కప్పర్ల ప్రభుత్వ పాఠశాల, ఇంటర్‌ఆదిలాబాద్, బీఎడ్ కరీంనగర్, ఎంఏ తెలుగు సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్‌లో పూర్తిచేసింది. జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) మూడో ర్యాంకు సాధించిన టీచర్ ఉద్యోగానికి ఎంపి కైంది. తండ్రి శంకర్ బడిలో స్వీపర్ కాగా తల్లి నర్సమ్మ అంగ న్‌వాడీ టీచర్‌గా పని చేస్తున్నారు.

పారిశుధ్య కార్మికుడి కొడుకు టీచర్‌కు ఎంపిక

తాంసి మండలంలోని కప్పర్ల గ్రామానికి చెందిన కడదారపు గంగాసాగర్ డీఈడీ పూర్తి చేశాడు. అయితే కోచింగ్ లేకుండా స్థానికంగా ఉన్న గ్రంథాలయంలో చదువుకుని డీఎస్సీ పరీక్ష రాసి సోమవారం వెలువడిన ఫలితాల్లో ఎస్జీటీ టీచర్‌కి ఎంపిక య్యారు. కాగా తండ్రి ఉశన్న స్థానిక గ్రామ పంచాయితీలో పారి శుధ్య కార్మికుడిగా పని చేస్తున్నాడు.

రెండు ఉద్యోగాలకు ఎంపికైన యువకుడు

బజార్‌హత్నూర్, అక్టోబరు1: డీఎస్సీ నియామక ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన పురింశెట్టి నర్సయ్య మూడవ ప్రయత్నంలో రెండు ఉద్యోగాలు సాధించి యువతకు ఆదర్శంగా నిలిచారు. స్కూల్ అసిస్టెంట్, మరియు తెలుగు పండిట్ రెండు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. రెండు ఉద్యోగాలు కూడా జిల్లా మొదటి స్థానంలో ర్యాంకు సాధించారు. పట్టువదలని విక్రమార్కుడిలా మూడవ ప్రయత్నంలో విజయం సాధించి ఉద్యోగాన్ని సంపాదించాడు.

గెలుపోటములు సహజం: ఎస్పీ

గుడిహత్నూర్, అక్టోబరు1: క్రీడా పోటీల్లో గెలుపు, ఓటమి సహజమని ప్రతిఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని ఎస్పీ గౌస్‌ఆలం అన్నారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో మండలకేంద్రం నిర్వహించిన వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గెలుపొందిన జట్లకు షీల్డ్‌తోపాటు నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఓడినవారు నిరుత్సాహ పడకుండా గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉట్నూర్‌డీఎస్పీ సీహెచ్ నాగేందర్, ఇచ్చోడ సీఐ భీమేష్, ఎస్సైలు సయ్యద్ ఇమ్రాన్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

'శ్రీహరి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి'

బోథ్, అక్టోబరు1: మండలంలో సోనాల గ్రామంలో ప్రతీ ఏడాది నిర్వహించే శ్రీవారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రతీఒక్కరు సహకరించాలని రామాలయ కమిటీ చైర్మన్ జీ.వి.రమణ కోరారు. ఈసారి బ్రహ్మోత్సవాల నిర్వాహణకు నూతనంగా తయారు చేసి రథాన్ని వినియోగించినట్లు ఆయన తెలిపారు.

పర్యాటక, చరిత్రాత్మక ప్రదేశాల గురించి యువత తెలుసుకోవాలి

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు1: దేశంలోని పర్యాటక, చరిత్రాత్మక ప్రదేశాల గురించి యువత తెలుసుకోవాలని జిల్లా ఓలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బాలూరి గోవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ఎనిమిది మంది రైడర్లు లడక్ యాత్ర చేపట్టారు. వీరి యాత్రను స్థానిక కలెక్టర్ బంగ్లా వద్ద జెండా ఊపి ప్రారంభించి సాగనంపారు. 7 వేల కిలో మీటర్ల యాత్ర కొనసాగుతుందన్నారు. గిరిజన క్రీడాభివృద్ధి అధికారి పార్థసారిథి, రైడర్లు పాల్గొన్నారు.

భాజపా పక్ష నేత మహేశ్వర్‌రెడ్డి దీక్షకు సంఘీభావం


ఏలేటి దీక్షకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

నిర్మల్ అర్బన్, అక్టోబరు 1 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయకుండా దాటవేస్తుందని నిర్మల్ మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు భాజపా నాయకుడు వి. సత్యానారాయణ గౌడ్ విమర్శించారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద రైతు రుణమాఫీ, ఇచ్చిన హామీలు నేరవేర్చడంలో కాంగ్రెస్ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా భాజపా పక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేపట్టిన దీక్షకు సోమవారం నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు భాజపా నాయకుడు వి. సత్యానారాయణ గౌడ్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్, ఎంపీ నగేష్, ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, తదితరులు పాల్గొన్నారు.

వశిష్ట డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే

నిర్మల్ అర్బన్, అక్టోబరు 1 : జిల్లా కేంద్రంలోని వశిష్ట డిగ్రీ కళాశాల విద్యార్థులు పట్టణంలోని ఆర్‌కే కన్వెన్షన్‌లో మంగళవారం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీటీవో రాజశేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ అఖిలేష్ కుమార్ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ శశిధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించండి

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 1 : అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సీడీపీవోకు ఆ సంఘం నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. నాయకులు పి. రమాదేవి, పద్మ కుమారి, శ్రీనివాసచారి, ఎస్. విలాస్, కే. రాణి, దయాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా పీఆర్‌టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

దిలావర్‌పూర్, అక్టోబరు 1 : దిలావర్‌పూర్ మండల పీఆర్‌టీయూ కార్యవర్గాన్ని మంగళవారం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాటకారి సాయన్న, చక్రాల హరిప్రసాద్‌ల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా యార సాయన్న, ప్రధాన కార్యదర్శి గోగుర్ల పద్మనాభం, మహిళా సెక్రటరీగా శ్రీరామోజి లావణ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు గంగాధర్ రావు, ఏ. నర్సయ్య, ఎన్. గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇటిక్యాల్ గ్రామ అభివృద్ధి నూతన కమిటీ ఎన్నిక

పెంబి, అక్టోబరు 1 : ఇటిక్యాల గ్రామ అభివృద్ధి నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎం. మహేందర్, ఉపాధ్యక్షులుగా సుంచు నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా మీర్జా సమ్మి బేగ్, సహాయ కార్యదర్శులుగా బాణావత్ వినాయక్, షబ్బీర్ ఖాన్, అయిండ్ల రాజేందర్, పాముల రాజు, కోశాధికారిగా పటేల్ గణేష్, ప్రచార కార్యదర్శిగా మద్దెల సురేందర్, దేవేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

'నీటి' జాగ్రత్తలు పాటించాలి

కుభీర్, అక్టోబరు 1 : మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని ఆర్‌డబ్ల్యూఎస్. డీఈ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో మండల గ్రామ పంచా యతీ వాటర్ మేన్‌లకు శిక్షణ తరగతులను నిర్వహించారు.

నిర్మల్ జిల్లా విద్యాసంస్థల్లో ముందస్తు బతుకమ్మ


వశిష్ట ఇంపెల్స్‌లో బతుకమ్మ సంబరాలు


వాసవి కిడ్స్‌లో సంబరాలు


వశిష్ట ఇంపెల్స్ టెక్నో స్కూల్‌లో ప్రిన్సిపాల్ గొల్లపల్లి మాధవి


బతుకమ్మ సంబురాలను నిర్వహిస్తున్న ఆయా పాఠశాలల విద్యార్థినులు

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 1 : నిర్మల్‌లోని ఎస్ఆర్ బాలికల కళాశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. విద్యార్థినులు బతుకమ్మ ఆడినృత్య ప్రదర్శన ఇచ్చారు. గోవర్ధన్‌రెడ్డి, దేవిదాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

వశిష్ట ఇంపెల్స్ స్కూల్‌లో..

వశిష్ట ఇంపెల్స్ టెక్నో స్కూల్‌లో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. ప్రిన్సిపాల్ గొల్లపల్లి మాధవితో పాటు సిబ్బంది, విద్యార్థులు బతుకమ్మ ఆడి ఆటపాటలతో అలరించారు. చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, డైరెక్టర్ దేవిదాస్ పాల్గొన్నారు.

వాసవి కిడ్స్ స్కూల్‌లో..

నిర్మల్‌లోని వాసవి కిడ్స్, ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ ఆడారు. ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ... బతుకమ్మ లాగా విద్యార్థినుల జీవితాలు ఆనందంగా ఉండాలన్నారు. తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు మరువరాదన్నారు. కరస్పాండెంట్ పోతారెడ్డి, కార్యదర్శి జగదీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విజయ ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

నిర్మల్ అర్బన్, అక్టోబరు 1 : నిర్మల్‌లోని విజయ ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. బతుకమ్మ సంబరాలలో భాగంగా విద్యార్థినులు బతుకమ్మ ఆటపాటలతో చూపరులను అలరింపజేశారు. ఈ సందర్భంగా పాఠశాల వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి అంబానీ మాట్లాడుతూ... ఇలాంటి పండుగలతో మన చరిత్ర సంస్కృతిని ప్రతిబింబిస్తాయని, ఇలాంటి పండుగలను కాపాడుకోవడం మన బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మంచిర్యాల నాగభూషణం, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సీరం విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ సామమోహన్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బాసర మండలంలో..

బాసర, అక్టోబర్ 1 : మండల బాసర మండలంలో పలు పాఠశాలల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో, హంసవాహిని విద్యాలయంలో, ఓని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు పాటలతో బతుకమ్మ వేడుకలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు.

తీరొక్క పూలను పేర్చి..

ముథోల్, అక్టోబరు 1 : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌తో పాటు మండలంలోని ఆయా పాఠశాలల విద్యార్థినులు మంగళవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. ముథోల్‌లోని శిశు మందిర్, రబీంద్ర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, ఫ్యూచర్ కాన్సెప్ట్ పాఠశాల, శ్రీవిద్యా, భాష్యంతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, పాఠశాలల్లో చిన్నారులు బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. ముందుగా వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, పూజలు చేశారు. బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు. అంతా ఒక్కచోట చేరి బతుకమ్మ సంబురాలు చేసుకున్నారు. చిన్నారులు సైతం బతుకమ్మలను అందంగా పేర్చి పూజలు చేశారు. అనంతరం సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖానాపూర్, అక్టోబరు 1 : పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో మంగళవారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మలను తయారు చేసుకొని ఈ సంబరాలకు హాజరయ్యారు. బతుకమ్మ పాటలతో, దండియా ఆటలతో విద్యార్థులు అలరించారు. ఈ వేడుకల్లో పదవ తరగతి విద్యార్థిని ఆసూరి శ్రీలక్ష్మీ చక్కని బతుకమ్మను అలంకరించినందుకు మొదటి బహుమతి గెలుపొందారు.

తానూర్, అక్టోబరు 1 : మండలంలోని బోరిగాం గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ముందస్తు బతుకమ్మ పండగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తీరొక్క పవ్వులతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మలను తయారు చేసి ఉత్సహంగా పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ గాయత్రి స్కూల్‌లో ..

నర్సాపూర్(జి), అక్టోబరు 1 : మండల కేంద్రంలో గల శ్రీ గాయత్రి స్కూల్‌లో బతుకమ్మ సంబురాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఆటపాటలతో నృత్యాలు చేస్తూ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ కాల్వ రఘు, గణేష్, వెంకటేష్, గజేందర్, టీచర్స్ పాల్గొన్నారు.

దేగాం పాఠశాలలో..

భైంసా రూరల్, అక్టోబరు 1 : మండలంలోని దేగాం పాఠశాలలో మంగళవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ. పువ్వులను పూజించే సంస్కృతి మన తెలంగాణకే సొంతం అని అన్నారు. పాఠశాలలో విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ ఘనంగా బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమా శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి భోజన్న, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ మాడల్ పాఠశాలలో..

కుంటాల, అక్టోబర్, 1 : మండల కేంద్రం కుంటాల స్థానిక ఆదర్శ మాడల్ పాఠశాలతో పాటు శాంతినికేతన్ పాఠశాల, తదితర పాఠశాలల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగు రంగుల పూలతో బతుకమ్మలను ఏర్పాటు చేసి ఆట పాటలతో బతుకమ్మ ఆడారు. అనంతరం సమీప చెరువులో నిమజ్జనం చేశారు.

విద్యాభారతి పాఠశాలలో

కుభీర్, అక్టోబరు 1 : మండలంలోని పల్సి గ్రామంలో గల విద్యాభారతి పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగు పవ్వులతో బతుకమ్మలను పేర్చి వాటిని మధ్యలో ఉంచి చుట్టూ ప్రదక్షిణలు వేస్తూ, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గంగాసింగ్, కరస్పాండెంట్ పోతన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.


బోరిగాం పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు


శ్రీ గాయత్రి స్కూల్‌లో బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తున్న దృశ్యం


పల్సి గ్రామంలోని విద్యాభారతి పాఠశాలలో..

andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
మంగళవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 31.9। కనిష్ఠం 25.2
నిర్మల్ జిల్లా వార్తలు
8
బుధవారం 2 అక్టోబరు 2024





ధాన్యం కొనుగోలుకు సర్వం సిద్ధం

ముథోల్, అక్టోబరు 1 : జిల్లావ్యాప్తంగా 1.35 లక్షల ఎకరాలలో రైతులు వరిపంటను సాగుచేశారు. ప్రస్తుతం వరిపంట పొట్ట దశలో ఉంది. మరో 20 రోజుల్లో పంటకోతకు రానున్న నేపథ్యంలో సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు వరి కొనుగోలుకై తగు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు, మిల్లర్లతో సమావేశం నిర్వహించి కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. పౌర సరఫరాలశాఖ ఆధ్వర్యంలో 228 సెంటర్ల ద్వారా జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను చేపట్టాలని అధికారులు నిర్ణయించుకున్నారు. ఈ నెల చివరివారంలో వరికోతలు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున అధికారులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లకు సన్నద్ధమవుతున్నారు. అయితే ఈ నెల 20 రోజులలో అవసరమైన చోట కేంద్రాలను ఏర్పాటు చేసి నవంబరు మాసంలో మొదటి వారంలోనే పూర్తి స్థాయిలో సెంటర్లను ప్రారంభించేందుకు ముందుకెళ్తున్నారు. అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిద్ధమవుతున్నారు. ఈ సీజన్‌లో ఎకరాకు 18 క్వింటాళ్ల చొప్పున 2.39 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. 2.39 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నుంచి స్థానిక అవసరాలు సీడ్ కోడ్ సుమారు 93 వేల మెట్రిక్ టన్నులు పోగా మిగతా 1.46 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయనున్నది. వీటిలో సన్నరకంలో 62.370 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకాలు 84.525 మెట్రిక్ టన్నులు ఉంటాయని అంచనా వేశారు.

జిల్లాలో 228 కేంద్రాలు

జిల్లాలోని 18 మండలాలకు గాను ఈ సీజన్ లో వరి కొనుగోలు చేపట్టేందుకు 228 కేంద్రా లను ఏర్పాటు చేయనున్నారు. వీటిలో ఐకేపీ 54 కేంద్రాలు, పీఏసీఎస్ 92 కేంద్రాలు, డీసీఎంఎస్ 77, జీసీసీ ఐదు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. మార్కెటింగ్‌శాఖ అధికారులు గత యాసంగి సీజన్‌లోనే కొనుగోలు సెంటర్ల ఏజెన్సీలకు 130 ప్యాడిక్లీనర్‌లను అందజేశారు. ఇప్పుడు మరో 95 ధాన్యం శుభ్రపరిచే పరికరాలు అందుబాటులో ఉంచ నున్నారు. అలాగే ముందస్తు జాగ్రత్తకై 4.560 టార్పాలిన్లు అవసరం ఉండగా 3.411 అందుబాటులో ఉంచనున్నట్లు పే ర్కొన్నారు. అలాగే దానిని తూకం వేసేందుకు 300ల వరకు ఎలక్ట్రానిక్ కాంటాలను సిద్ధంగా ఉంచారు. ప్రతీ సెంటర్‌లో క్యాలిపర్‌ను అందుబాటులో ఉంచి సన్నరకం ధాన్యాన్ని నిర్ధారించనున్నట్లు పేర్కొంటున్నారు. అలాగే ఖానాపూర్, సారంగాపూర్ మార్కెట్ యార్డ్‌లో రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు డ్రైయర్స్‌ను అందుబాటులో ఉంచనున్నారు. దీంతోపాటు తేమ శాతాన్ని గుర్తించేందుకు 250 మీటర్లను అందుబాటులో పెట్టనున్నారు.

వరికి మద్దతు ధర...

వరిధాన్యం క్వింటాల్ ఏ గ్రేడ్ రూ. 2,320, సాధారణ రకానికి రూ. 2,320 మద్దతు ధర కల్పించనున్నారు. అయితే సన్నరకం ధాన్యానికి రూ.2,320 రూపాయలతో పాటు 500ల రూపాయలు బోనస్ ఇవ్వనున్నారు. వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. అయితే ఈ సీజన్‌కు జిల్లావ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కోసం గన్ని బ్యాగ ులు సమకూర్చేందుకు చర్యలు చేపడుతున్నారు.

ఐకేపీ ఆధ్వర్యంలో 54 కేంద్రాలు

● విజయలక్ష్మి, డీఆర్‌డీవో, నిర్మల్

జిల్లాలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఐకేపీ ఆధ్వర్యంలో ఈ యేడు 54 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. రైతులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఇదివరకే విధి విధానాలన్నీ పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా ముందుకెళ్తున్నాం.

మరో 20 రోజుల్లో వరి కోతకు వస్తుంది

గట్టుపెల్లి హన్మండ్లు, రైతు



నేను 4 ఎకరాలు దొడ్డు రకం, ఒక ఎకరంలో సన్నరకం వరి పంట సాగు చేశాను సుమారు రూ. 50 వేల వరకు పెట్టుబడి పెట్టాను. మరో 20 రోజుల్లో కోతకు వస్తుంది. అలాగే 4 ఎకరాల్లో సోయా పంట వేశాను. దీనికి రూ. 60 వేల పెట్టుబడి పెట్టాను. మరో మూడు రోజుల్లో కోతకు వస్తుంది. సోయా పంట గత సంవత్సరం కంటే కొంత వర్షాల కారణంగా తక్కువ దిగుబడి రానుంది.

ఎకరంన్నర వరి సాగు చేశాను

ఒరగంటి లక్ష్మీకాంత్, రైతు



నేను ఎకరంన్నరలో దొడ్డురకం మరో అరెకరంలో సన్నరకం వరి పంట సాగుచేశాను. సుమారు రూ. 50 వేల వరకు పెట్టుబడి పెట్టాను. మరో 15 రోజుల్లో ఈ పంట దిగుబడులు ఇంటికి రానున్నాయి. ఈయేడు దిగుబడులు ఆశించిన స్థాయిలో రావు. కొంత తగ్గుతాయి.

ఈనెల 5 నుంచి సోయా కొనుగోళ్లు ప్రారంభం

జిల్లాలో ఈ నెల 5 నుంచి సోయా కొనుగోళ్లు చేపట్టేందుకు అధికారులు సిద్ధమయ్యారు. జిల్లాలో లక్ష పది వేల ఎకరాలలో సోయా పంట సాగుచేశారు. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టారు. వ్యవసాయ సహకార సంఘాలు రైతుల వద్ద నుంచి పంటను సేకరిస్తాయి. ఈ ఏడాది సోయాకు క్వింటాల్‌కు రూ. 4,892 మద్దతు ధర ప్రకటించగా, ప్రైవేట్ వ్యాపారులు క్వింటాల్‌కు రూ. 4,650 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. కనీస మద్దతు ధర కంటే బహిరంగ మార్కెట్‌లో సోయా ధర తక్కువ ఉండడంతో రైతులు మార్క్‌ఫెడ్‌లో విక్రయించే అవకాశాలున్నాయి. ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేసే ధర కంటే మద్దతు ధర ఎక్కువగా ఉండడంతో రైతులు భారీగా పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తారు. అన్నదాతలకు ఇబ్బంది కలుగకుండా చూడడంతో పాటు పూర్తిస్థాయిలో పంట కొనుగోళ్లు జరిగితేనే రైతులకు ప్రయోజనం ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. జిల్లాలో ఈ నెల 5 నుంచి కుభీర్, తానూర్, ముథోల్, సారంగాపూర్, భైంసాలో అధికారులు సోయా కొనుగోలు కేంద్రాల్లో సోయా కొనుగోలు ప్రారంభం కానున్నట్లు జిల్లా మార్క్‌ఫెడ్ అధికారి ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

బాసర అవినీతిపై విజిలెన్స్‌లో ఫిర్యాదు



విజిలెన్స్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న బాసర మండల నాయకులు

బాసర, అక్టోబర్, 1: బాసర సరస్వతి దేవస్థానంలో అవినీతి అక్రమాలు చోటుచేసుకుంటున్నాయంటూ స్థానికులు కొందరు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. బాసర తాజా మాజీ జడ్పీటీసీ వసంత రమేష్ ఆధ్వర్యంలో విజిలెన్స్ కమిషనర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసి విచారణ జరిపించాలని కోరారు. లడ్డు ప్రసాదం, ముడి సరుకుల కొనుగోళ్లలో, లడ్డు విక్రయాల్లో, ప్రసాదాల విభాగంలో, అభివృద్ధి పనుల్లో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుందని అందులో పేర్కొన్నారు. రాజకీయ నాయకులతో కొందరు ఉన్నతాదికారులు సంబంధాలు పెట్టుకొని అక్రమాలకు తెరలేపారని అందులో ప్రస్తావించారు. వసతిగృహం మరమ్మతులకు రూకోట్ల నిధులు వెచ్చిస్తున్నారని అవసరం లేకుండానే అంచనాల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయని అందులో ఆరోపించారు. గత నాలుగు సంవత్సరాల నుంచి ఆలయంలో జరిగిన లావాదేవీలు, ఖర్చులపై విచారణ చేపట్టాలని కోరారు. సిబ్బంది నుండి ఫోన్ పే ద్వారా లావాదేవీలు జరగాలని పూర్తి విచారణ చేపట్టాలని అన్నారు.

మంత్రులకు ఆహ్వాన పత్రాలను

అందజేసిన ఆలయ అధికారులు



మంత్రులు సీతక్క, కొండా సురేఖకు ఆహ్వాన పత్రాలను అందజేస్తున్న బాసర దేవస్థాన అధికారులు, ఆస్థాన పండితులు

బాసర, అక్టోబర్ 1 : జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలను కలిసి మంగళవారం ఆలయ అధికారులు దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రాలను అందజేశారు. అదేవిధంగా దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు అమ్మవారి ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనాలు అందజేశారు. మూలనక్షత్రం రోజు హాజరయ్యే అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని ఇద్దరు మంత్రులను కోరారు. ఆలయ ఈవో విజయ రామరావు, ప్రధాన అర్చకులు సంజీవ్ మహారాజ్, వేద పండితులు నవీన్ శర్మ, తదితరులు మంత్రులను కలిసిన వారిలో ఉన్నారు.

పకడ్బందీగా డీఎస్సీ ధ్రువపత్రాల పరిశీలన

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 1 : జిల్లాలో డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు డీఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం 12 బృందాలను ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇచ్చామన్నారు. 342 ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఏసీజీ పద్మ, సెక్టోరియల్ అధికారులు, ఎంఈవోలు పాల్గొన్నారు.

పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

కుంటాల, అక్టోబర్, 1: మండలంలోని కల్లూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు ఇంటి వద్ద సిద్ధం చేసుకొని రకరకాల వంటకాలను ఈ ఫెస్టివల్‌లో ప్రదర్శనలో ఉంచారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



చించాలలో మురికి కాలువను పరిశీలిస్తున్న డీపీవో

ముథోల్, అక్టోబరు 1 : గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని డీపీవో శ్రీనివాస్ అన్నారు. డ్రై డేలో భాగంగా మంగళవారం మండలంలోని చించాల, తరోడా, ముథోల్ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మురికి కాలువలు, నీటి కుళాయిలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణపై సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాలకు పర్మిషన్ తీసుకున్నారా లేదా అని కార్యదర్శులకు అడిగి తెలుసుకున్నారు. అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టరాదన్నారు. అలాగే గ్రామంలో వివిధ వ్యాపార దుకాణదారులు వెంటనే గ్రామ పంచాయతీ నుండి అనుమతి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అమిత, ప్రసాద్ గౌడ్, భాస్కర్ గౌడ్, తదితరులున్నారు.

గ్రామ పంచాయతీల్లో స్టీల్ బ్యాంక్‌ల ఏర్పాటు



గ్రామ పంచాయతీలకు స్టీల్ వస్తువులు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో

దిలావర్‌పూర్, అక్టోబరు 1 : మండలంలో స్వచ్ఛత హీసేవ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్‌ను నిషేదించి స్టీల్ బ్యాంక్‌లను అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు నిర్ణయించారు. ఇందుకోసం ప్రతి గ్రామ పంచాయతీలో స్టీల్ బ్యాంక్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే గుండంపల్లి, న్యూలోలం గ్రామ పంచాయతీల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన అధికారులు అవి సత్ఫలితాలివ్వడంతో తాజాగా బన్సపల్లి, కాల్వ, సాంగ్వి గ్రామ పంచాయతీల్లో స్టీల్‌బ్యాంక్‌లను ఏర్పాటు చేస్తున్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని అక్టోబరు 2న ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో అరుణరాణి తెలిపారు. మిగితా గ్రామ పంచాయతీల్లో త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె చెప్పారు. ప్రజలు ప్లాస్టిక్ సంబంధిత వస్తువులు వాడకుండా అవసరమైనప్పుడు స్టీల్ బ్యాంక్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో గోవర్ధన్ పాల్గొన్నారు.

డిజిటల్ కార్డుల అమలుకు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

● రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



కార్యక్రమంలో వివిధ జిల్లాల కలెక్టర్లతో పాటు వివిధ జిల్లాల అధికారులు

నిర్మల్ అర్బన్, అక్టోబరు 1 : డిజిటల్ కార్డుల అమలుకు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సాయంత్రం హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాల కలెక్టర్లకు పైలెట్ ప్రాజెక్టుపై మంత్రి దిశానిర్దేశం చేశారు. నూట పంతొమ్మిది నియోజకవర్గాల్లోని ఏదైనా ఒక ఊరు లేదా మున్సిపాలిటీలోని ఒక వార్డును ఎంచుకొని రోజుకు 30 నుండి 40 ఇళ్ల చొప్పున ఈ నెల 3 నుండి 8వ తేదీ వరకు సర్వే చేయాలని సూచించారు. సర్వే బృందాలలో నలుగురు ఆఫీసర్లు ఉండే విధంగా టీంను నియమించాలని, అందులో ఎంపీడీవో లేదా తహసీల్దార్ స్థాయి అధికారి టీం లీడర్‌గా ఉండాలని, వీరిపై ఆర్డీవో స్థాయి అధికారి సూపర్వైసింగ్ చేయాలని ఆదేశించారు. ఈ సర్వేలో భాగంగా ప్రతి ఇంటిలోని ప్రతి కుటుంబ సభ్యుడి పూర్తి వివరాలు సేకరించాలని ఒక కుటుంబానికి 10 అంకెలతో కూడిన ఐడెంటిటీ నెంబర్‌ను, కుటుంబంలోని ఒక్కొక్క సభ్యుడికి 11 అంకెలతో కూడిన ఐడెంటిటీ నెంబర్‌ను కేటాయిస్తారన్నారు. అధికారులు పూర్తి అప్రమత్తతతో ఏ విధమైన పొరపాట్లు జరగకుండా ఈ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు నోడల్ ఆఫీసర్‌గా అడిషనల్ కలెక్టర్ స్థాయి అధికారి వ్యవహరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల కలెక్టర్లతో పాటు వివిధ జిల్లా అధికారులు కూడా పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ... డిజిటల్ కార్డుల అమలు సర్వేను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అధికారుల బృందాలు ప్రతి ఇంటి వివరాలను సేకరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డీఆర్‌వో భుజంగరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న ఈశ్వరీబాయి

కలెక్టర్‌ను కలిసిన మహిళా కమిషన్ సభ్యురాలు

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 1 : మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరీబాయి మంగళవారం కలెక్టర్ అభిలాష అభినవ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కలెక్టర్‌కు మొక్కను అందజేశారు.

వయో వృద్ధుల సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలి

● స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



మాటాడుతున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ర్యాలీలో పాల్గొన్న అదనపు కలెక్టర్ , వృద్ధులను సత్కరిస్తున్న దృశ్యం

నిర్మల్ అర్బన్, అక్టోబరు 1 : వయో వృద్ధుల సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌టీఆర్ మైదానం నుండి పెన్షనర్ భవన్ వరకు నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... తల్లిదండ్రులు, వయో వృద్ధులపై గౌరవంగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, వారిని ప్రేమ, ఆప్యాయలతో చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వృద్ధులకు నష్టం జరిగినా, అన్యాయం, నిరాదారణకు గురి అయినా అధికారులను లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14567ను సంప్రదించాలన్నారు. వృద్ధుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టి వృద్ధుల స్థిర, చర, రక్షణ, మెయింటెనెన్స్ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

వృద్ధులకు వారి హక్కులు, చట్టాలపై పూర్తిగా అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం వృద్ధులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షుడు ఎంసీ లింగన్న, వివిధ మండలాల సీడీపీవోలు, రిటైర్డ్ ఉద్యోగులు, సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దుర్గా నవరాత్రులకు పటిష్ట భద్రత ఏర్పాట్లు : ఎస్పీ

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 1 : జిల్లాలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ జానకి షర్మిల పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. దిలావర్‌పూర్‌లో జరిగే గంగనీళ్ల జాతర, బాసరలో మూల నక్షత్రం సందర్భంగా మహా అక్షరాభ్యాసం తదితర వేడుకలకు గట్టి ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో పెండింగ్ కేసులు, తదితర వాటిని అడిగి తెలుసుకున్నారు. గంజాయి కేసులు, రౌడీ షీట్లు, పోక్సో, దొంగతనాలు, మహిళలపై నేరాలు తదితర వాటిపై సమీక్ష చేశారు. పెండింగ్ కేసులు సత్వర పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులపై ప్రత్యేక దృష్టి కేటాయించాలని పోక్సో కేసుల విచారణ వేగవంతం చేయాలన్నారు. నెలవారీగా నిర్వహించాల్సిన పెట్రోలింగ్, మట్కా, గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపాలన్నారు. దొంగతనాల నివారణకు సర్కిల్ పరిధిలో ప్రత్యేక టీములను నియమించాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసేవారిపై చట్టపర చర్యలు తీసుకోవాలన్నారు. భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, సీఐలు, ఎస్సైలు, ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వరుసగా ప్రభుత్వ

కొలువులు సాధిస్తున్న సృజన

● మళ్లీ డీఎస్సీలో సెకండ్ ర్యాంక్



నిర్మల్ అర్బన్, అక్టోబరు 1 : నిర్మల్ పట్టణం బంగల్ పేట్‌కు చెందిన గంద్రత్ సృజన వరుసగా సర్కార్ కొలువులు సాధిస్తూ రికార్డ్ బ్రేక్ చేస్తున్నారు. రిటైర్డ్ టీచర్ గంద్రత్ కిషన్ కూతురైన సృజన ఎంఎస్సీ, బీ ఎడ్ పూర్తి చేసి పోటీ పరీక్షల్లో పాల్గొన్నారు. మొదట ఆమె పంచాయతీ సెక్రటరీ పరీక్షల్లో జిల్లా టాపర్‌గా నిలిచి ఆ పోస్టును సంపాదించారు. ఆ తర్వాత హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్ట్ పరీక్షల్లో కూడా టాపర్‌గా నిలిచి ఆ ఉద్యోగాన్ని దక్కించుకున్నారు. ఆమె ప్రస్తుతం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ఖానాపూర్‌లో పనిచేస్తూనే మళ్లీ డీఎస్సీలో బయోలాజికల్ స్కూల్ అసిస్టెంట్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ డీఎస్సీ పరీక్షలో ఆమె బయోసైన్స్ స్కూల్ అసిస్టెంట్ విభాగంలో జిల్లాస్థాయి రెండవ ర్యాంక్ సాధించి స్కూల్ అసిస్టెంట్ కొలువును ఖాయం చేసుకున్నారు. ఇలా వరుసగా ప్రభుత్వ కొలువులు సాధిస్తున్న గంద్రత్ సృజనను స్థానిక బంగల్‌పేట్ ఆంజనేయ యువజన సంఘం సభ్యులు అభినందించారు.

పూలాజీబాబా

ఆలయ 23వ వార్షికోత్సవం

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 1 : పూలాజి బాబా 23వ వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ పూలాజి బాబా ధ్యాన కేంద్రంలో ధ్వజారోహణ చేశారు. ప్రత్యేక పూజలో సతీసమేతంగా కలిసి పాల్గొన్నారు.

శ్రీగిరి క్షేత్రంలో పూజలు

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 1 : నిర్మల్‌లోని శ్రీగిరి క్షేత్రంలో మంగళవారం శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకాలు, ప్రత్యేకపూజలు చేశారు. సమీప ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి గణపతి, నవనాగులను దర్శించుకున్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎస్. కిషన్, నరేష్, చిన్నయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో

ఒకరికి తీవ్ర గాయాలు

దిలావర్‌పూర్, అక్టోబరు 1 : జాతీయ రహదారి 61పై మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన హరీష్ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. హరీష్ తన ద్విచక్ర వాహనంపై నిర్మల్ నుంచి దిలావర్‌పూర్ వస్తూ బస్టాండ్ సమీపంలో వాహనం అదుపు తప్పి పది మీటర్ల మేర ఈడ్చుకెళ్లింది. ఈ ప్రమాదంలో హరీష్ ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. 108 అంబులెన్స్‌లో నిర్మల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

కావేరి లైబ్రరీ పాఠకులు డీఎస్సీకి ఎంపిక

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 1 : నిర్మల్‌లోని కావేరి లైబ్రరీ పాఠకులు సోమవారం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో ఉపాధ్యాయ పోస్టుకు ఎంపికయ్యారు. బి. శ్రావణి, బి. రాజు. కే. గీత, ఎం. లిఖితారెడ్డి, డి. ప్రసన్న, స్రవంతి, తిరుమలేష్, ఏ. నాగజ్యోతి, ప్రతిభ, శ్రీకాంత్ ఎంపికైన వారిలో ఉన్నారు. ఫౌండేషన్ చైర్మన్ అప్పాల చక్రధారి, కోశాధికారి శశికళకు వారు కృతజ్ఞతలు తెలిపారు.